విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పుర పాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం యర్ర గొండపాలెంలోని అంబేద్కర్ జగజ్జీవన్ రాం ఆడిటోరియంలో సంకల్ప్ సప్తహ్ సంవృద్ధి దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా చేయూత అందిస్తుందన్నారు. ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో 7 జిల్లాల్లో 15 మండలాలు ఎంపికైతే అందులో ప్రకాశం జిల్లాలో యర్రగొండపాలెం మండలం ఎంపిక కావటం విశేషమన్నారు. ప్రభుత్వం అందించే పలు కార్యక్రమాల ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకోవాలన్నారు. యర్రగొండ పాలెంలో కోట్ల రూపా యలు ఖరీదు చేసే స్థలాన్ని మహిళా మార్ట్ కోసం కేటాయించామన్నారు. త్వరలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా యర్రగొండపాలెంలో మహిళా మార్ట్ ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎల్డిఓ బివిఎన్ సాయికుమార్, యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సర్పంచి రామావత్ అరుణాభాయ్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డిలు పాల్గొన్నారు.

చదవడం నాకిష్టం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని శాఖా గ్రంథాలయంలో గ్రంథా లయ నిర్వాహకులు గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్య ములో చదవటం నాకిష్టం కార్యక్రమము ఆది వారం జరిగింది. ఈ కార్యక్రమానికి పిల్లలు విరి విగా పాల్గొని జ్ఞాన సముపార్జన చేసుకున్నారు. కావున గ్రామస్తులు తమ పిల్లలను చదవటం నాకిష్టం కార్యక్రమానికి పంపి తమ పిల్లలను కూడా మేథావులుగా తయారు చేసుకోవాలని గ్రంథ పాలకులు కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

389 మందికి కంటి వైద్య పరీక్షలు
282 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి అమరావతి గ్రౌండ్లో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం ఉచితమేగా కంటి వైద్య శిబిరం జరిగింది. శంకర కంటి ఆసు పత్రి పెదకాకాని, జనని చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంత నివారణ సంస్థ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు దృశ్య, దివ్యభారతి కంటి వైద్య శిబిరంకు హాజరైన వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. 389 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా 282 మందికి కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి కంటి వైద్య పరీక్షలు, బీపీ, షుగర్ టెస్టులు చేసి కంటి ఆపరేషన్ కు ఎంపికైన వారికి విడతల వారీగా ఆసుపత్రికి తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్జిక్యూటివ్స్ నాగబాబు, రవి, పారా మెడికల్ స్టాఫ్, ఐ టిడిపి కోఆర్డినేటర్లు మార్నేని రామకృష్ణ, రమాదేవి, రెహ్మాన్, రోశయ్య, రాము, నాగరాజు, ఖాసీం, మహేంద్ర, సత్యం, రంగసాయి, తెలుగు మహిళలు కరణం అరుణ, వాజీదా, దొరసాని, పార్వతి, వెంకట లక్ష్మీ, తులసి, మౌలాబీ తదితరులు వలంటీర్లుగా ఉన్నారు.

వల్లూరమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని వల్లూరమ్మ గుడిలో ఆదివారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలినేనితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరిలో కొవ్వొత్తుల నిరసన

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు చంద్రబాబు అరెస్టును వ్యతిరే కిస్తూ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్క ఉగ్ర సింహారెడ్డి ఆధ్వర్యంలో గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం అంటూ కాంతితో క్రాంతి కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీలో 7వ వార్డులోని తెలుగుదేశం కార్యాలయంలోని టీడీపీ శ్రేణులు లైట్లు నిలిపివేసి కొవ్వొ త్తులు, సెల్ ఫోన్ లైట్స్ వెలిగించి నిరసన తెలిపారు. ఆధారాలు లేకుండా చంద్ర బాబు నాయుడుని కొట్ట పూరితంగా అరెస్టు చేశారని నినాదాలు చేశారు.ఈ కార్య క్రమంలో తమ్మనేని సురేంద్ర రెడ్డి, అచ్చాల రవి, కృష్ణ, శ్రీనివాస రెడ్డి, రవి, శ్రీకాంత్, రమేశ్, సంబుల వెంకటే శ్వర్లు, పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి, ఆర్వీ నారాయణ, చింతలపూడి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

గుంటి గంగలో భక్తుల కోలాహలం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగ క్షేత్రంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. ఉదయం నుండే ఆలయ పూజారిణి విజయలక్ష్మి గుంటి గంగ మూలవిరాట్టును పట్టు వస్త్రాలతో, పూలమాలతో, బంగారు, వెండి ఆభరణాలతో అందంగా అలంకరించారు .అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండే కాక జిల్లా నలుమూల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో అమ్మవారి మొక్కులు తీర్చుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్ రెడ్డి దేవాలయంలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. 218 దర్శనం టికెట్లు, 8 వాహన పూజలు జరిగాయని, అమ్మవారికి భక్తులు 4 చీరలు, 1860 రూపాయల విరాళాలు అందించారని ,ఆదివారం ఒక్క రోజు 4386 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మినరల్ మాయ

- అడ్డగోలుగా వాటర్ ప్లాంట్ల నిర్మాణం
- అనుమతులకు పాతర
- నీటి పరీక్షలు నిల్
- నిద్ర వస్తలో అధికార గణం - లక్షల్లో తాగునీటి వ్యాపారం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్య .. మినరల్ వాటర్ వ్యాపారులకు వరంగా మారింది. గ్రామాల్లో సరఫరా అవుతున్న సాగర్ నీరు శుభ్రంగా ఉండకపోవడంతో పాటు ఆ నీరు తాగితే రోగాల బారిన పడుతున్నామని వైద్యానికి వేలు ఖర్చు పెట్టుకోవడం కంటే మినరల్ వాటర్ తాగటం మంచిదని ప్రజలు భావిస్తున్నారు. దీంతో మినరల్ వాటర్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. అన్ని వ్యాపారాల్లో ఉన్నట్టే నీటి వ్యాపారంలో కూడా అనేక మాయలు జరుగుతు న్నాయి అసలు మినరల్ వాటర్ అవునా కాదా..? అనే.. సందేహంతో అక్రమాలు జరుగుతున్నాయి. కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, వెలిగండ్ల, హనుమంతునిపాడు, సీఎస్‌పురం, పామూరు, పీసీపల్లి మండలాల్లో అనధి కారకంగా 200 కు పైగా వాటర్ ప్లాంట్ లో ఉన్నట్లు అంచనా. వీటిలో ఎన్ని ప్రమాణాలు పాటిస్తున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి నీరు తాగి జనం రోగాల బారిన పడుతున్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి కనీసం 1600 అడుగుల స్థలం ఉండాలి. ఆ స్థలంలో ఏర్పాటు చేసిన ప్లాంట్లు ఫీలింగ్ రూం , స్టోరేజ్ గది ,మైక్రో బయాలజీ కెమికల్ ల్యాబ్ ,ప్లాంట్ రూమ్ తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్రమాణాలతో ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఖర్చు బాగానే అవుతుందని చాలా ప్రాంతాల్లో ఒక్క గదిలో వాటర్ ప్లాంట్ ను నిర్వహిస్తున్నారు. ఇలాంటి ప్లాంట్లకు అనుమతి లేనట్లే. వాటర్ ప్లాంట్ నిర్వహణకు టెక్నీషియన్ అవసరం ఎప్పటికప్పుడు నీటిని పరిశీలించి నెలకు ఒకసారి వాటర్ ప్లాంట్ నీటిని వేరే లాబరేటరీ కి పంపించి పరీక్షలు నిర్వహించాలి. కెమికల్ టోటల్ వాటర్ డిస్పోస్ లెవెల్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. లేకపోతే ఆ నీరు తాగిన వాళ్లకు మోకాళ్ల నొప్పులు, కిడ్నీ వ్యాధులతో పాటు ఇతర రోగాలు వస్తాయి. వాటిని రికార్డులో భద్రపరచాలి. అధికా రులు తనిఖీ నిర్వహించకపోవడంతో వాటర్ ప్లాంట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నీటితో వ్యాపారం చేసి లక్షల్లో గడుస్తున్నారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు :- మినరల్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పట్టణాలు గ్రామాల్లో సైతం ఈ వాటర్ ప్లాంట్ లో దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉన్న మినరల్ వాటర్ చాలా మందికి కావాలి. బబుల్ వాటర్ రూ. 15 రూపాయలు నుంచి రూ. 12 రూపాయలకు అంటూ విసుగుత ప్రచారం చేస్తూ ప్రజలకు మినరల్ వాటర్ ను మరింత చేరువ చేస్తున్నారు. టీ దశలో మినరల్ వాటర్ నీరు ప్రజలకు నాణ్యత ప్రమాణాలతో అందుతుందా లేదా అనే విషయాన్ని అధికారులు గుర్తించాల్సి ఉంది. కనిగిరి నియోజకవర్గంలో నిబంధనలు మేర నడిపే మెంటల్ వాటర్ ప్లాంట్లు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే సంబంధిత అధికారులు పట్టినట్లు ఎవరిష్టంతో పుట్టగొడుగుల్లా వీధికో వాటర్ ప్లాంట్ ఏర్పాటు అవుతుంది.

కిడ్నీ సమస్యలతో సతమతం :- మీనరల్ వాటర్ ప్లాంట్లలో కలిపే ద్రవాలు, బిఎస్ఐ ముద్ర తో ఉన్నాయా లేక నక్లీ వాడుతున్నారని ఎప్పుడు ఎప్పుడు తనిఖీ చేయాలి. శుద్ధ ప్లాంటు ఏర్పాటు చేయటానికి బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా ఆమోదం పొందాల్సి ఉంది. ఈ సంస్థ అధికారులు ప్లాంట్లో నీటి స్వచ్ఛత యంత్రాలను స్వయంగా పరిశీలిస్తారు. దీనికి ప్రత్యేకంగా ల్యాబ్ ఏసి నీళ్ళు నింపేందుకు ప్రదేశం ఉండాలి. ఇలాంటి ప్రమాణాలతో నడిపే ప్లాంట్లు లేకపోవడంతో సాధారణ మినరల్ వాటర్ ప్లాంట్ నీళ్లు తాగితే ప్రజలు రోగాల పాడిన పడుతున్నారు. గ్రామాల్లో వాటర్ తాగడం వల్ల చాలా మంది ప్రజలు కిడ్నీ సంబంధిత రోగాల బారిన పడి చికిత్స కోసం లక్షలు ఖర్చుపెట్టి ఆర్థికంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది మోకాళ్ళ నొప్పులు వచ్చి సతమతమవుతున్నారు. మన శరీరానికి అవసరమైన కాల్షియం, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, మెగ్నీషియం వంటి మినరల్స్ వంటివి మినరల్ వాటర్‌లో ఉండకపోవడంతో వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మినరల్ వాటర్ పేరుతో విక్రయించే వాటర్ ప్లాంట్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్

-ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలో హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీం 2022ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలో భాగంగ ప్రకాశం జిల్లా ఎస్పీమలిక గర్గ్ ఐపియస్ రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను కాపాడేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా దురదృష్టవశాత్తు హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులో మరణించిన/తీవ్ర గాయాలైన మోటార్ వాహనల చట్టము-1988 సెక్షన్ 163 ప్రకారం హిట్ అండ్ రన్ మోటార్ ఆక్సిడెంట్ స్కీం-2022 ద్వారా నష్టపరి హారాన్ని 15 రోజుల్లో చెల్లించుటకు మార్పు చేయబడినదని, ఎవరికైనా మోటార్ వాహనం డీ కొని మరణిస్తే ఆ వక్తికి 2,00,000/- మరియు తీవ్రంగా గాయపడినట్లయితే రూ.50,000/- పరిహారం అందుతుందని, ఈ స్కీం 2022 ఏప్రెల్ 1వ తేదీ నుంచి అమలులో ఉన్నదని, ఈ పథకం ప్రకారం 15 రోజుల కాలపరిమితిలో క్లెయిమ్‌ల పరిష్కారం డిస్ట్రిక్ట్ కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ద్వారా ఇవ్వబడుతుందని తెలియజేశారు. హిట్ అండ్ రన్ మోటార్ ఆక్సిడెంట్ స్కీం 2022 బెనిఫిట్స్ పొందుటకు సదరు వ్యకి పోలీస్ స్టేషన్ లో ఇచ్చే ఫస్ట్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఎఫ్ఎఆర్)మరియు ఎఫ్ఐఆర్ కాపీలను, దరఖాస్తు దారుడు/బాధితుడు (తీవ్రమైనగాయం విషయంలో) లేదా లీగల్ రీప్రజెంటేటివ్ (బాధితుడు మరణించిన సందర్భంలో) ఫారమ్-1, అప్లికేషన్ ,ఆధార్ కార్డుగాని, ఓటర్‌కార్డ్‌గాని, పాన్‌కార్డు కాని ఎంఆర్ఓ లేదా ఆర్డీఓ ఆఫీస్‌లో ఇవ్వవలసి వుంటుందన్నారు. క్లెయిమ్‌దారు యొక్క బ్యాంక్ పాస్ బుక్,బాధితులకు చికిత్స చేసిన ఆసుపత్రిలో ఏదైనా ఉంటే నగదు రహిత చికిత్స బిల్లు కాపీ మరియు ఫారం-4 కాపీలు, తాలూకా రెవెన్యూ సబ్ డివిజన్‌లో ఉన్న ఏ అధికారైన విచారించి, క్లాయిమ్ వాస్తవికతను మరియు అందరి తరపున స్వీకరించే వ్యక్తిని చూపించడానికి ఏదైనా ఇతర స్టేట్‌మెంట్‌లతో చట్టపరమైన వారసులు నివేదికను సమర్పించాలన్నారు. వివరాలు పరిశీలించిన తరువాత 15 రోజులలో పరిష్కరించి లబ్ధిదారుకు అందిస్తారని తెలిపారు. సంబంధిత వివరాల కోసము పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

ఐక్యత విజయ పదం సభను జయప్రదం చెయ్యండి

- రిటైర్డ్ కలెక్టర్ విజయకుమార్ ర్యాలీలో పాల్గొనండి
- దళిత నేత నీలం నాగేంద్ర విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఒంగోలు : సోమవారం సాయంత్రం ఒంగోలు లో జరిగే ఐక్యత విజయ పదం సభను జయప్రదం చెయ్యాలని నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం తన కార్యాలయం లో విలేకర్ల తో మాట్లాడుతూ రిటైర్డ్ కలెక్టర్ విజయ కుమార్ చేపట్టిన ఐక్యత ర్యాలీలో కలెక్టరేట్ వద్ద పేద ప్రజలందరూ పాల్గొనాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ గ పని చేసిన విజయకుమార్ రిటైర్డ్ అయ్యి తడ నుంచి పేద ప్రజల సమస్యలు తెలుసుకొనడం కోసం పాదయాత్ర చేపట్టారన్నారు. పేదరిక నిర్మూలనకు మహిళ సంఘాల స్థాపనకు (వెలుగు) ద్వారా కృషి చేసిన వినూత్న ఐఎయస్ అధికారి విజయకుమార్ అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఎండీగా ఎస్సీ ఎస్టీలకు ఇన్నోవాలు, బస్సు లు, జేసీబీలు, లాంటి అత్యంత విలువైన యూనిట్లు నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్ సిఎఫ్ డిసి, ఎన్‌డదికెఎఫ్‌డిసి లాంటి పథకాలను అమలు చేసిన సంక్షేమ సారధి విజయకుమార్ తెలిపారు. నాడు ఎస్సీ కార్పొరేషన్‌లో విజయ కుమార్ ప్రవేశ పెట్టిన వాలంటీర్ విధానం నేడు జగన్ ప్రభుత్వం అమలు చేస్తూన్నా 50 ఇళ్లకు ఒక వాలంటీర్ విధానం సృష్టికర్త కూడా విజయ కుమార్ అని అన్నారు. చరిత్ర లో వైయస్ రాజ శేఖరరెడ్డి, జగన్, లోకేష్‌లు అధికారం కోసం పాద యాత్రలు చేసారన్నారు. అంటరానితనం కుల వివక్ష మత మోద్యం అగ్రకుల ఆధిపత్యం ఫ్యూడ లిజం పై ఎదురుకున్న విజయకుమార్ జరుప బోయే సోమవారం ఒంగోలు సభను జయప్రదం చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో దళిత నాయ కులు చప్పిడి వెంగలరావు, దార అంజయ్య, తానికొండ ఆనంద్, పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో విద్యార్థిని శిరీష ప్రతిభ

విశాలాంధ్ర-తర్లుపాడు : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 1వ తేదీన ఆవోపా సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీజీ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో మార్కాపురం డివిజన్ స్థాయిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి ఆరు నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాలకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుండి ఆసక్తి గలవిద్యార్థిని, విద్యార్థులు సుమారు 400 మంది పాల్గొన్నారు. అందులో సీనియర్ విభాగంలోతర్లుపాడుమండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న వివి శిరీష ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో అక్టోబర్ 8వ తేదీ అనగా ఆదివారం ఉదయం మార్కాపురంలో వేంచేసి యున్న అమ్మవారి శాల దేవస్థానం ఆలయ ప్రాంగణంలో గెలిచిన విజేతలకు బహుమతులను సంస్థ కార్యనిర్వహకులైన అధ్యక్ష కార్యదర్శులు దేవి శెట్టి రామ శేఖర్, చీదాల లక్ష్మణరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ, వో, పాసంస్థ ప్రెసిడెంట్ దేవి శెట్టి రామ శేఖర్ కార్య దర్శి చీదాల లక్ష్మణరావుకలు జువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు వేణు బాబు, రామారావు, మురళీధర్, విజయ్ కుమార్, నాగసుధీర్, విద్యార్థిని తల్లిదండ్రులు, వారిశ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

విజయవాడ బస్ సర్వీసులు పెంచాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నుండి విజయవాడ వెళ్లేందుకు ఎక్స్ప్రెస్ బస్ సర్వీసులను పెంచాలని దర్శి నియో జకవర్గ ప్రజలు కోరుతున్నారు. దర్శి నుండి ప్రజలు గుంటూరు విజయ వాడ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కళాశాలలో చదువు తున్నాను విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు సెలవు దినాల్లో వీలు లేకుండా రద్దీగా ఉంటు న్నాయని నూతన బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఉద యం 6 గంటలకు పొదిలి టు విజయవాడ 9గంటలకు పొదిలిటు విజయవాడ బస్ సర్వీసులు కొనసాగుతున్నాయని 9 గంట లకు దర్శి చేరుకునే విజయవాడ బస్సు వారాంతం కొనసాగించడం లేదని కొనసాగించాలని కోరుతు న్నారు. అదేవిధంగా గతంలో ఒంటి గంటకు విజయవాడకు ఉన్న బస్ సర్వీసును రద్దుచేశారని తిరిగి పునరుద్ధరించాలని అంటున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరిం చాలని సమయ పాలంతో ప్రజల కోరుతున్నారు.

మన్నం హరిబాబుకి అశ్రు నివాళి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలం లోని ఎం నిడమలూరులో వైసీపీ జిల్లా యువనాయకులు, యువపారిశ్రామిక వేత్త, సామాజిక సేవాపరుడు మన్నం హరిబాబు ఆదివారం తెల్లవారు జామున కన్ను మూశారు. హరిబాబు హైదరాబాద్‌లో పారిశ్రామిక వేత్తగా వ్యాపారం చేస్తూ తన కుటుంబంతో జీవనం సాగిస్తున్నారు. మరణం వెంటాడుతున్న సమయంలో గుండె ఆగిపోయింది. ఆదివారం తెల్లవారు జామున 6 గంటలకు తన స్వంత స్వగ్రామం నిడమలూరుకి తీసుకొని వచ్చారు. హరిబాబుకి నివ్వాళ్ళు అర్పించుటకు పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, బొట్ల రామారావు, ప్రవీణ్ కుమార్,టంగుటూరు జడ్పీటీసీ మన్నం అరుణకుమారి, లాయర్ మన్నం వెంకటేశ్వర్లు, టంగుటూరు ఎంపీపీ పటాబంజుల కొటేశ్వరమ్మ, ఏకా ప్రభాకర్, సుభాష్, నిడమలూరు నాయకుడు వళ్ళం రెడ్డి రమణారెడ్డి, నిడమలూరు ఎంపిటీసి మేళం చిన్నమ్మాయి, విజ్ఞాన శ్రీను, వైసీపి కొండెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్ బాబు, నిడమలూరు వైసీపి గ్రామ అధ్యక్షుడు వాకా బాలకృష్ణ రెడ్డి, నిడమలూరు ఉపసర్పంచ్ కాకుమాని సుబ్బారావు, ఎంద్రపాటి గోపి, సుధీర్, బీజేపి సోషల్ మీడియా కొండెపి నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ కవి మధురశ్రీ, జైభీమ్ భారత్ కొండెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కె కృష్ణ, బుద్ధ కోటి, సీపీఐ నాయకుడు మోజెస్, మరియు భార్య రాధ, కుమారుడు, కుమార్తె, తల్లిదం డ్రులు గ్రామ ప్రజలు, బంధువులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు పూలమాల లతో హరిబాబుకి నివాళ్ళు అర్పించారు.

అదుపుతప్పి లారీ బోల్తా క్లీనర్ మృతి

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై పులి శివ నాగరాజు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వేములపాడు ఘాట్ రోడ్డు వద్ద శనివారం అర్ధరాత్రి సిమెంట్ దిమ్మలతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో అక్కడకక్కడే క్లీనర్ మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే హనుమంతునిపాడు మండలం ఎస్సై పులి శివ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మాట్లాడుతూ గిద్దలూరు నుంచి రైల్వే ట్రాక్ సిమెంట్ దిమ్మెలతో ఒంగోలు వైపు వెళ్తున్న లారీ ఘాట్ రోడ్డు వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా కొట్టడం జరిగింద న్నారు. ఈ ప్రమా దంలో లారీలోని క్లీనర్ కాళ్ల సుబ్బారావు (30) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింద న్నారు. అలానే లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలు కావడంతో పొదిలి వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలియజేశారు.

చంద్రబాబు బయటకు రావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబు కడిగిన ముత్యం లా బయటకి రావాలని చిన్నగుడిపాడు గ్రామంలో చెరువు కట్టమీద గంగమ్మకు 101 టెంకాయలు కొట్టి గంగమ్మకు ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు దొడ్డా శేషాద్రి, వద్దేలి వెంకటేశ్వర్లు, చిన్నగురవయ్య, రాజకృష్ణ, వెంకటరత్నం ఆంజనేయులుగోపాలు, చిన్నపాలంకయ్య, పెద్ద అవులయ్య, సత్యనారాయణ, చిన్నారాజయ్య శ్రీను, రామయ్య, యరయ్య, వెంకటేశ్వర్లు, బాబు బోరయ్య, నాగరాజు, జోసఫ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో గత 12 గంటలుగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదివారం ఉదయం నుంచి పలుమార్లు కరెంటు పోతూ వస్తూ ఉండడం పై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క బయట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఇంట్లో ఉండలేక బయటకు వెళ్లలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ ఉండడంతో క్రికెట్ ప్రియులు విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్ట్ దుర్మార్గం.



విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గపు చర్యని ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి యారవ ప్రసాదరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని మోపాడు గ్రామంలో చంద్రబాబునాయుడు పై అక్రమాకేసులకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలజాల ప్రసాద్, తెలజాల మాధవరావు, మోరుబోయిన గడ్డయ్య యాదవ్, దేవరపు మాల్యాద్రి, కల్లూరి ఖాజామస్తాన్, మట్లే రాహుల్, యర్సింగ్ మాలకొండ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిపోతున్న తెల్లరాయి

- పీసీపల్లి మండలంలో భారీగా తెల్లరాయి వ్యాపారం
- అధికారుల అండదండలతో రాష్ట్రాలు దాటుతున్న వైనం
- నామమాత్రంగా మైనింగ్ అధికారుల దాడులు ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి
- జేసీబీలతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు... గుల్లవుతున్న ప్రభుత్వ భూములు

విశాలాంధ్ర-పీసీపల్లి : తెల్లరాయి అక్రమ వ్యాపారం పీసీ పల్లి మండలం లో జోరుగా సాగుతోంది మండలానికి చెందిన కొందరు బడా వ్యాపారులు నాయకులు ఈ దందాను అక్రమంగా కొనసాగిస్తున్నారు మండలంలోని దివాకరపల్లి అడవులు లక్ష్మక్కపల్లి గుంటుపల్లి తురకపల్లి వెంగలాయపల్లి మురుగమ్మి పొన్నలూరు మండలంలోని తిమ్మపాలెం వేటపాలెం మాలపాడు అటవీ పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా తెల్లరాయిని యంత్రాల సహాయంతో వెలికి తీసి కూలీల సహాయంతో సైజు ముక్కలు చేసి అటవీ పరివాహక ప్రాంతాల నుండి జనసంచారం లేని ప్రాంతంలో భారీగా నిల్వచేసి రాత్రి వేళల్లో లారీల సహాయంతో అక్రమంగా ఇతర రాష్ట్రాలు దాటిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా అక్రమంగా దోసుకుంటున్నారు అక్రమ తెల్ల రాయి నిల్వలో మండలంలో భారీగా ఉన్నట్లు సమాచారం అక్రమ వ్యాపారం గుట్టురట్టు కాకుండా చాలా కాలంగా గుట్టుగా సాగుతోంది. దీంతో మండలంలోని రెవిన్యూ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి.

అక్రమ తెల్లరాయి వ్యాపారస్తులకు అండగా అధికారులు :- ఇది ఇలా ఉండగా అధికారుల అండదండలు అక్రమంగా తరలించే తెల్లరాయి వ్యాపారులకు పుష్కలంగా లభిస్తున్నాయి దీంతో అక్రమ తెల్ల రాయి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతోంది. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం జరుగుతుంది. మామూళ్లకు కక్కుర్తి పడి తెల్లరాయి వ్యాపారానికి కొందరు అధికారులు రూట్ క్లియర్ చేస్తున్నారు. మరి కొన్ని సందర్భాల్లో దగ్గరుండి మరి అక్రమ తెల్ల రాయి లారీలను దాటించిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

ఆ వైపు కన్నెత్తి చూడని అధికారులు :- మండలంలోని రెవిన్యూ భూములు ఆక్రమణకు గురవుతున్నా రెవిన్యూ భూములతో పాటు కొండలు గుల్లవుతున్నా సంబంధిత శాఖల అధికారులు కానీ మైనింగ్ అధికారులు దాడులు చేయకపోవడంతో కనీసం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో తెల్లరాయి అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. దీంతో అక్రమార్కులకు తెల్ల రాయి వ్యాపారం కాసులు వర్షం కురిపిస్తుంది. ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ గ్రామాల్లో కొంత బీడు భూములను ఆ గ్రామంలోని బ్రోకర్ల ద్వారా లీజుకు తీసుకుని వారు చేసే అక్రమాలకు అడ్డుకట్టగా ఉపయోగిస్తూ మిగతా భూముల్లో కూడా రాత్రి పగలు తేడా లేకుండా నల్లమందు సహాయంతో డ్రిల్లింగ్ మిషన్లతో ఖనిజాన్ని మాయం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ దోపిడీ పోరంబోకు భూముల్లో గత దశాబ్దాలుగా అక్రమంగా జరుగుతున్నా మైనింగ్ అధికారులు దాడులు మాత్రం నామమాత్రంగా ఉన్నాయి. పక్క గ్రామాలనుంచి కూలీలను తీసుకుని వచ్చి నల్లమందు సహాయంతో బ్లాస్టింగ్ చేసి భూమిలో నుంచి రాయిని బయటకు తీయించి దందాలకు పాల్పడుతున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్నా అటువైపు సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని పలు గ్రామాల్లోని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ తెల్లరాయి ఎక్కడ దొరుకుతుందో ముందుగా పక్క ప్లానింగ్ ప్రకారం అంచనా వేసి ఆ గ్రామాల్లోని కొంతమంది బ్రోకర్ల ద్వారా వ్యాపారానికి సంబంధించి ముందుగా చర్చించుకుని అక్రమ తెల్లరాయి వ్యాపారానికి శ్రీకారం చుడతారు. అప్పుడప్పుడు గ్రామాల్లో మేకలు గొర్రెలు కాపరులు సహకారంతో అక్కడ అధికారులు దాడులు చేసినట్లు పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఒకటి రెండు క్వారీలను అనుమతులను అదునుగా తీసుకుని మిగతా వారు లైసెన్స్ ఉన్న వారికీ కొంత డబ్బు ముట్టజెప్పి దొంగచాటుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

ఇతర దేశాల్లో భలే గిరాకి :- ఇతర దేశాల్లో ఈ తెల్ల బంగారానికి ఎక్కువగా గిరాకీ ఉంటుంది. ఈ తెల్ల బంగారానికి ఒక టన్నుకు రూ 20 వేల నుండి రూ30 వేల పైగా ఉంటుందని సమాచారం ఇక్కడ నుండి రాత్రి వేళల్లో నెల్లూరు కృష్ణపట్నం పోర్ట్ వరకు లారీలలో తరలించి అక్కడ నుండి షిప్ ల సహాయంతో జపాన్ రష్యా ఇండోనేషియా మలేసియా వంటి ఇతర దేశాలకు రవాణా చేస్తున్నట్లు సమాచారం. అయితే ఆయా దేశాల వారు ఎక్కువగా ఈ తెల్ల బంగారాన్ని గ్రేడ్ల రూపంలో విభజించి క్వాలిటీ రాయిని ఆట వస్తువులకు గడియారాలు గ్లాసులు కెమికల్స్ వంటి గాజువస్తువులు తయారు చేసేందుకు వినియోగిస్తారు.

మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు :- అయితే అక్రమ తెల్లరాయి వ్యాపారం సంబంధిత అధికారులకు తెలిసే జరుగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమార్కుల నుండి సంబంధిత అధికారులకు భారీగా సీల్డ్ కవర్లలో మామూళ్లు అందుతున్నాయని పక్కా సమాచారం. నెలవారీగా మామూళ్లు ఇవ్వనిదే తెల్ల రాయిని తరలించేందుకు అధికారులు రూట్ క్లియర్ చేయట్లేదు నెల నెల మామూలు ఇచ్చిన వారికి వెంటనే అధికారులు అండదండలు ఇచ్చేసి మేము చూసుకుంటాం మీ ఇష్టం అని హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది అక్రమ వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి సంబంధిత శాఖ అధికారులు తాము అధికారులమనే సంగతే మర్చిపోయి అక్రమార్కులకు దాసోహం అయిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉన్నతాధికారులు స్పందించి అక్రమ తెల్ల రాయి రవాణాపై చర్యలు తీసుకుంటారో లేదో చూద్దాం.

బీసీల ద్రోహి జగన్ రెడ్డి

- వైసీపీ పాలనలో బీసీ సోదరుల భవిష్యత్తు అంధకారం ముత్తుముల
- బాబుకు తోడుగా 26వ రోజు రిలే నిరాహార దీక్షలలో టీడీపీ గాండ్ల సంఘం నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో బీసీలకు మేలు చేస్తామని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి బీసీల సంక్షేమం బీసీల అభివృద్ధి అంటూ ఆర్భాటంగా ప్రకటనలు చేసి, బీసీ కార్పొరేషన్ల ఏర్పాటులోనూ అదే స్థాయిలో బూటకపు ప్రచారాలు చేసి ఎటువంటి మేలు చేయకుండా బీసీ సోదరులకు వెన్నుపోటు పొడిచాడని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ గిద్దలూరులో 26వ రోజు ఆదివారం రిలే నిరాహార దీక్షలలో కంభం మండలం రావిపాడు గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ గాండ్ల సంఘం నాయకులు పాల్గొన్నారు. వారికీ సంఘీభావంగా అశోక్‌రెడ్డి ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి నేను విన్నాను నేను ఉన్నాను అని బీసీ సోదరులను చేతివృత్తుల వర్గాలను నట్టేట ముంచాడని,వైసీపీ పాలనలో బీసీ సోదరుల భవిష్యత్తు అంధకారంగా మారిందని నిధులు లేని బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, బీసిలకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సహాయం అందించలేదన్నారు.నాడు తెలుగుదేశం హయాంలో బిసిల సంక్షేమం కోసం ఆదరణ పథకం ద్వారా చేతివృత్తుల వారికీ పరికరాలు,బీసి సోదరులకు సబ్సిడీ రుణాలు,బీసీ విద్యార్థులకు విదేశీ విద్య,మూగజీవాలకు రుణాలు,ఇన్సూరెన్స్ లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అందించటం జరిగిందని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో బీసీల ద్రోహి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జెడ్పిటిసి సభ్యులు బుడత మధుసూదన్ యాదవ్,కంభం మండల అధ్యక్షులు తోట శ్రీను,రావిపాడు మాజీ సర్పంచ్ మద్దుకూరి కోటయ్య,పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి,బీసీ సంఘం నాయకులు ఓబిలిబోయిన వెంకటయ్య యాదవ్,మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా,రావిపాడు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు వేములపాటి సుబ్బారావు,నల్లబోలు జోగేశ్వరరావు, ఔరంగబాద్ మాజీ సర్పంచ్ గుంటిక శ్రీను,రాష్ట్ర బీసీ సాధికార సభ్యులు బోయిల్ల రోషన్ బాబు, ఎస్.శ్రీనివాసులు, నంది శ్రీను, గంగసపల్లె వెంకటసుబ్బయ్య,చిట్టెంశెట్టి పెద్ద ఈశ్వరయ్య, ఎం.శంకర్, చిట్టెంశెట్టి కృష్ణయ్య, ఉమ్మడిశెట్టి, కంభం మండల ప్రధాన కార్యదర్శి ఆరెపల్లె మల్లిఖార్జున,పాల్వాయి మురళీ, గుర్రం వెంకట రాజు, అలవాల ప్రసాద్, గాండ్ల సంఘం నాయకులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చప్టాను పూడ్చినా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు వయ సీతానగరం మీదుగా మార్కాపురం వెళ్లేరహదారి అయినా ఆర్ అండ్ బి రోడ్డు ద్వారా వర్షాకాలంలో ప్రయాణికులకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా ఉండేందుకు సీతా నాగులవరం గ్రామానికి సమీపాన రోడ్డుకు తూర్పు భాగము నుండి పడమర వైపుకు వర్షపు నీరు ప్రవహించేందుకు ఆర్ అండ్ బి సంస్థ వారు పెద్ద తూములతో కూడిన సిమెంట్ కాంక్రీట్‌తో సబ్టాను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో వర్షాకాలంలో ప్రయాణికులకు రాకపోకల నిమిత్తం ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావడం లేదు. కానీ ఇటీవల సబ్ టాకు సమీపాన ఉన్న రైతులు కొందరు నీరు పోయే తూములకు అడ్డుకట్ట వేయటంతో వర్షాకాలంలో నీరంతా రోడ్డుపై ప్రవహిస్తూ రాకపోక లకు అంతరాయం సంభవిస్తాయన్న ఆందోళనలో ప్రయాణికులలో ఉద్భవించింది. ఈ సమస్య పై సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా, నిమ్మకు నీరెక్కినచందంగావ్యవహరిస్తున్నట్లు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్య రాబోయే రోజుల్లో జటిలం కాకముందే సంబంధిత అధికారులు వర్షాలు పడక ముందే జాగరూకత వహించి మట్టి కట్టలు వేసి అడ్డగించిన వారిపై తగిన చర్యలు తీసుకొని రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా

ముందు జాగ్రత్త వహించాల్సిందిగా ప్రజల కోరుతున్నారు. ఈ సమస్య పట్ల సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం అధోగతి పాలు

విశాలాంధ్ర-కనిగిరి : ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఒంగోలు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ తెదేపా ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన అమరావతి గ్రౌండ్లో 26వ రోజు సామూహిక రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేయటం తగదన్నారు. కార్యక్రమంలో హనుమంతుని పాడు మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి, గుడిపాటి ఖాదర్, కనిగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని సురేంద్ర రెడ్డి, వెలుగురి చంద్ర, శేఖర్, బుల్లా బాలబాబు, బ్రహ్మారెడ్డి, చెన్నయ్య, ఖాజా, శ్రీనివాసులు, కోట సురేష్, జిలానీ, దుర్గ, లక్ష్మీ,ధన లక్ష్మీలు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు పచ్చదనంతో కళ కళ

కాయ దశకు వచ్చిన మిరప చేను

కాయ దశలో ఉన్న పత్తి చేను

విశాలాంధ్ర-ముండ్లమూరు : అదునులో వర్షాలు కురిసి రైతులకు అనుకూలంగా ఉండడంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు పచ్చదనంతో కళ కళ లాడుతున్నాయి. ప్రకృతి కరుణించడంతోపాటు ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు అమలు చేస్తుండడంతో మెట్ట భూముల్లో రైతులు సిరులు పండిస్తున్నారు. గత రెండు సీజన్లలో రైతులకు అనుకూలంగా పంటలు పండి నాలుగు రూపాయలు మిగిల్చుకున్నారు. కంది, పత్తి ,సజ్జ, పెసర ,ఆముదం, మిరప, వరి, మొక్కజొన్న, మినుము, చెరుకు, కూరగాయలు, పశుగ్రాసం, తోటలు ఆశాజనకంగా ఉన్నాయి. మండలం లోని పసుపుగల్లు, ముండ్లమూరు, కమ్మవారిపాలెం, వేముల, ఈదర, భీమవరం, పూరిమెట్ల, ఉమామహేశ్వ రపురం, తమ్మలూరు మారెళ్ళ, నాయుడుపాలెం, సుంకర వారిపాలెం, నూజిలపల్లి, బట్లపల్లి, శంకరాపురం , పోలవరం, వేంపాడు, తదితర గ్రామాలలో కంది1108 హెక్టార్లు, పత్తి66 హెక్టార్లు, సజ్జ320 హెక్టార్లు, కొర్ర4 హెక్టార్లు, పెసర3 హెక్టార్లు, పశుగ్రాసం 60 హెక్టార్లు, కూరగాయలు5 హెక్టార్లు, ఆముదం1 హెక్టారు, మిరప1545 హెక్టార్లు, వరి530 హెక్టార్లు, మొక్కజొన్న628 హెక్టార్లు, మినుము85 హెక్టార్లు, చెరుకు5 హెక్టార్ల లలో సాగు చేపట్టారు. ప్రస్తుతం చెరువులు కింద బోర్లు కింద వరి పశుగ్రాసం సాగు చేశారు. రైతుల ఉత్సాహం చూపుతున్నారు.

టీవీ మెకానిక్ పఠాన్ మహమ్మద్ ఖాన్‌కు నివాళులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లా ఎలక్ట్రికల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు టీవీ మెకానిక్ పఠాన్ మహమ్మద్ ఖాన్ (గోరె) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని సానుభూతిని తెలియజేసి పదకొండు వేల రూపా యలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు, యూనియన్ నాయకులు పివి శేషయ్య, బి రాజు, కోనంగి చిరంజీవి, ఎన్‌వి సుబ్బారావు, ఎం.శ్యాముల్ తంబి అన్న, శివ పార్వతి శ్రీను తోపాటు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సిద్దయ్య, జాల అంజయ్య, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహమూద్ అబ్దుల్ నగర ప్రముఖులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు అభివృద్ధి కమిటీ కార్యదర్శి టి . భక్త సింగ్ రాజు. జలీల్ న్యాయవాది కరిముల్లా తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రాజకీయ సమీకరణాలపై సుదీర్ఘంగా చర్చించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆదివారము కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పామూరు మండల వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి కొండారెడ్డి తో చర్చించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో జిల్లా రథసారథి బాలినేని శ్రీనివాసులు రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు. మండల స్థాయిలో పార్టీ చేపట్టవలసిన విధి విధానాల గురించి పర్యటన చేపట్టాలని రామిరెడ్డి సూచించగా త్వరలో బాలినేని ని నియోజకవర్గంలో పర్యటన ఖరారు చేసి కార్యకర్తలలో జోష్ నింపే విధంగా కార్యచరణ చేపడదామని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, తదితర అంశాలపై దృష్టి పెడదామని ముగ్గురు నాయకులు అభిప్రాయపడ్డారు.

బెంగళూరులో జరిగిన సమర శంఖారావం

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం బెంగళూరులోని మార్తనహళ్లిలో జరిగిన మాతృభూమి కోసం సమర శంఖారావం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉగ్ర మాట్లాడుతూ ఏపీలో అరాచక పాలన జరుగుతుందని, సైకో పాలనలో ప్రజలు విసుకు చెందిపోతున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడు అరెస్టు చేయటం వైసిపి కుట్రలో భాగమన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదని అన్నారు. ఈ నిరసనసభలో కనిగిరి ప్రాంతానికి చెందిన తెదేపా నాయకులు ,తెలుగు ప్రజలు, ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం పోతవరం గ్రామ కొండ వద్ద అక్రమంగా మట్టిని తవ్వ కాలు జరుపుతున్న రెండు జేసీబీలను మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను మార్కాపురం మైనింగ్ ఏడి వర్మ పట్టు కున్నారు. స్వాధీన పరుచుకున్న టిప్పర్లను, జెసిబిలను దర్శి స్టేషన్‌లో అప్పగించినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారి వర్మ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. వాహనాలను సీజ్ చెస్తామని అన్నారు. మట్టి మాఫియా అక్రమాలకు అడ్డు కట్ట వేస్తామని అన్నారు. మట్టి తవ్వకాలు జరిపిన ప్రాం తలను గుర్తించి తవ్వకాలు జరిపిన వారి పై చర్యలు తీసుకుంటామని అన్నారు.

కిషోర్ పాస్టర్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పాస్టర్ ప్రశంస దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఎదురాళ్లపాడు గ్రామంలో క్రిస్టియన్ కాలనీలో గల బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్‌గా సేవలందిస్తున్న రెవరెండ్ గొంగటి కిషోర్ కుమార్ పాస్టరమ్మ గిరి కుమారిలను ఆదివారం చర్చిలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఏడాది అక్టోబర్ నెల రెండవ ఆదివారం ఈ పాస్టర్ల దినోత్సవం జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజాన్‌లకు వేతనాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్, మౌజాన్‌లకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అభివృద్ధి సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా అన్నారు. స్థానిక బిలాల్ మసీదు ఆవరణలో ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం నియోజక వర్గ సమావేశం కమిటీ అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇమామ్,మౌజాన్ ల వేతనాల కొరకు క్రొత్తగా దరఖాస్తు చేసుకొన్న వారికి గత 5 సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇంతవరకు మంజూరు చేయలేదని,వేతనాలు మంజూరు కాకపోవడంతో మసీదుల కమిటీ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయాలని కోరారు. కమిటీ ఉపాధ్యక్షులు పి జఫ్రుల్లాఖాన్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఖాబారస్తాన్(స్మశానం) ప్రహారి గోడల నిధులు మంజూరు కొరకు దరకాస్తులు చేసుకోమని తె లియజేయగా గిద్దలూరు నియోజకవర్గం నుండి 34 గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకొనగా ఇంతవరకు నిధులు మంజూరు కాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ చాంద్ బాషా,పి హుసెంఖాన్,పి.సయ్యద్ పీరాఖాన్,షేక్ దస్తగిరి, నన్నేవలి, దాదా పీర,ఇబ్రహీం,మౌలాలి,సయ్యద్ ఖాసిం, ఇక్బాల్, ఖాదర్ భాష, రఫి, అమీర్, ఖాసింవలి తదితరులు పాల్గొన్నారు.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 3వ వార్డుకు చెందిన 40 కుటుంబాలు నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు ఉలాపు బాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన గోనుగుంట్ల నరసయ్య,గుడిమెట్ల నరసింహులు, ఉలాపు కృష్ణ, తిమ్మిశెట్టి రవికుమార్,బెల్లం సాయి, పుల్లయ్య,ఉలాపు చిన్నకేశవులు, కేతనబోయిన వేణుగోపాల్, చల్లా ప్రసాద్, మస్తాన్ యాదవ్, దస్తగిరి, గోనుగుంట్ల నరసింహులు, సురేష్, సైదయ్యాదవ్, ప్రసాద్, ప్రవీణ్, గుడిమెట్ల ఓబయ్య, ఇండ్ల సింగరయ్య, ఈశ్వర్, సుభాన్, మస్తాన్, షరీఫ్, తలారి ప్రవీణ్, ఎం.శ్రీను, కార్తీక్, బొంతా వెంకట్, తొండమళ్ళ రాజగోపాల్,శారూక్,బి రామకృష్ణ, కంచర్ల సుభాష్, సంతోష్, పవిత్ర కుమార్, అరవింద్, బొంతా రాంబాబు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడును జైలు నుంచి బయటికి రాకుండా ఏ శక్తి ఆపలేదు

ఉప్పుగుండూరులో మౌన నిరాహార దీక్ష

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : చంద్రబాబు నాయుడును జైలు నుండి బయటకి రాకుండా ఏ శక్తి ఆపలేదు అని కే సెల్వం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా నాగులప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కే సెల్వం ఒక్కరోజు మౌన నిరాహారదీక్ష కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు గోగినేని ఆంజనేయులు చేతుల మీదుగా నిమ్మరసం అందజేసి మౌన నిరాహార దీక్ష విరమించారు. అనంతరం కే సెల్వం మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు కోసమే చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారని అన్నారు. అయనను జైలు నుంచి బయటకు రానివ్వకుండా చేయడం కోసం వైసిపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. చంద్రబాబును బయటకు రానివ్వకుండా ఏ శక్తి ఆపలేదని ఆయన అన్నారు. ఈ దీక్షకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గోగినేని ఆంజనేయులు, కనగాల శ్రీనివాసరావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, తెలగతోటి జాన్సన్, ఒమ్మేవరం గ్రామ సర్పంచ్ పాలపర్తి బాలకోటి, గద్దల రమేష్, జాలాది సురేంద్ర, నల్లూరి భాస్కరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షని ప్రారంభిస్తున్న పాపారావు

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టుని ఖండిస్తూ దర్శి నియోజకవర్గ టీడీపీ జనసేన మహిళా మండలి ఆధ్వర్యంలో సంఘీభావ రిలే నిరసన దీక్షనిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిదులుగా మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారవు దీక్షని ప్రారంబించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ అక్రమ అరెస్టుల నుండి కడిగిన ముత్యం గా బయటికి వస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన టీడీపీ పొత్తులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు చిట్టె. వెంకటేశ్వర్లు, నేమిలయ్య, కూరపాటి శ్రీను, దర్శి మండల జనసేన అధ్యక్షురాలు పుప్పాల. భూలక్ష్మి, దర్శి మున్సిల్ చైర్మన్ నారపుశెట్టి. పిచ్చయ్య, టీడీపీ స్టేట్ మహిళా కమిటీ సభ్యురాలు శోబారాణి, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మరెళ్ల. వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐ. టీడీపీ కన్వీనర్ యస్. వి. రామయ్య, నియోజకవర్గ బీసీ కమిటీ కన్వీనర్ మోడీ. వెంకటేశ్వర్లు, వివిద హెూదాల్లో ఉన్న టీడీపీ నాయకులు కాట్రాజు నాగరాజు, మధు, పారా. గాలెయ్య, స్టివెన్, వెంకట్రామయ్య, గద్దం. బాలయ్య, సత్యం తదితర టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.